# INITIATIVE ON PREVENTION OF SOIL AND WATER POLLUTION

Usha Rama Engineering College students initiated a campaign on prevention of Soil and Water Pollution by visiting door to door to all houses, schools, Govt. offices in the village of Telaprolu. Distributed pamphlets printed in local language about Organic Farming its benefits, Prevention of loss of soil fertility its need, Reduction of Plastic usage its importance, prevention of soil pollution, protection and conservation of water resources, recharge pits, prevention of water pollution and conducted meetings and explained about these items to the common public. Civil Department and NSS have collectively conducted this event. Civil HOD Dr.Sundara Kumar and NSS head Dr. Srihari Babu have coordinated the program. It was received good response and Government officials appreciated the students. College Chairman Sri. S.Ramabrahmam, Director Dr.RajasekharaRao and Principal Dr.G.V.K.S.V. Prasad have appreciated the students who participated in the event.



## భూమి, నీటి సంరక్షణపై అవగాహన

**ఉంగుటూరు:** భూమిని, నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎన్ఎస్ఎస్ ప్రోంగ్రాం కోఆర్డినేటర్ వి.శ్రీహరిబాబు తెలిపారు. తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు భూమిని, జలాల్ని రక్షిద్దాం భవిష్యత్తును కాపాడుకుందాం అనే కార్యక్రమాన్ని తేలప్రోలులో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి భూమి, నీటిని సంరక్షించుకోవాల్సిన అవశ్యకతను వివరించారు. సేంద్రియ వ్యవసాయం, భూసార పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, భూకాలుష్యం అరికట్టడం, జలసంరక్షణ, ఇంకుడు గుంతలు, జలకాలుష్య నియంత్రణ అంశాలపై కరపత్రాలు ముద్రించి ప్రజలకు పంపిణీ చేశారు. కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మాం, డైరెక్టర్ కె.రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ ప్రసాద్ విద్యార్థులను అభినందించారు.

రైతులకు వివరిస్తున్న ఉషారామ విద్యార్థులు



# భూమి జల సంరక్షణ పై అవగాహన సదస్సులు

**ఉంగుటూరు తెలుగుతేజం** భూమిని జలాన్ని రక్షిద్దాం. భవిష్యత్తును కాపాడుదాం..అనే నినాదాలతో ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషా రామ సివిల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇంటింటా ప్రచారం గావించారు సేంద్రియ వ్యవసాయం భూసార పరిరక్షణ ప్లాస్టిక్ వాడకం తగ్గించడం భూ కాలుష్యం అరికట్టడం జల సంరక్షణ ఇంకుడు గుంతలు జల కాలుష్య నియంత్రణ తదితర అంశాలపై కరపత్రాలు గ్రామస్తులకు పంపిణీ చేశారు సదస్సులు నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో సామాన్య జనావాసాల్లో తిరిగే కరపత్రాలు అందజేశారు సివిల్ ఇంజనీరింగ్ విభాగం శాఖాధిపతి డాక్టర్ సుందర్ కుమార్ ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి డాక్టర్ శ్రీహరి సమన్వయం చేశారు కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్ ప్రిన్సిపాల్ ప్రసాద్ వీరిని ప్రత్యేకంగా అభినందించారు

# భూజలాలను రక్షిద్దాం- భవిష్యత్తు కాపాడదాం

సూర్య ప్రతినిధి –గన్నవరం

భూమి, జలాలను రక్షిద్దాం– భవిష్యత్తు కాపాడదాం అంటూ గన్నవరం నియోజవర్గం ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సుందర్ కుమార్ , ఎన్ ఎస్ ఎస్ విభాగాధిపతి శ్రీహరి విద్యార్థులు సమన్వయం చేసుకుంటూ అవగాహన కార్యక్రమం చేపట్టారు. సేంద్రియ వ్యవసాయం , భూసార పరిరక్షణ ,ప్లాస్టిక్ వాడకం తగ్గించటం , వాయు , జలకాలుష్యం నివారణకు ,ఇంకుడు గుంతలు నిర్మాణం పై రైతులు , గృహిణులు , ప్రభుత్వ కార్యాల యాలు, కళాశాల , పాఠశాలలకు వెళ్లి విద్యార్థులు కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు.కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం, డైరెక్టర్ రాజశేఖర్ రావు , ప్రిన్సిపల్ ప్రసాద్ విద్యార్థులు అభినందన తెలిపారు.







